ప్రజాశక్తి

బుధవారం 16 అక్టోబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

రెడ్ అలర్ట్

- జారీ చేసిన వాతావరణ శాఖ
- నేడు భారీ నుంచి అతి భారీ వర్షాలు
- 5 మండలాల్లోని 18 గ్రామాలపై ప్రభావం
- జిల్లాకు ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం రాక
- కలెక్టర్ అన్సారియా వెల్లడి

నాగులుప్పలపాడు మండలం, ఉప్పుగుండూరు గంగమ్మ సెంటర్‌లో నీటమునిగిన ఎస్టీ కాలనీ

శింగరాయకొండ, పాకల తీరంలో కొట్టుకొచ్చిన సముద్ర తాబేలు

కొండపిలో నీటమునిగిన మిర్చి పంట

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వాయుగుండం ప్రభావంతో ఈనెల 16న భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసిందని కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ దృష్ట్యా అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ ఇళ్లలో నుంచి బయటకు రావద్దని ఆమె సూచించారు. వర్షాలతో ▶ 2లో

ఆకస్మిక వరదలొచ్చే అవకాశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణా సంస్థ వారి నుంచి వచ్చిన సమాచారం మేరకు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల ప్రకాశం జిల్లాలోని అర్ధవీడు, దోర్నాల, కంభం, పెద్దారవీడు, మార్కాపురం, రాచర్ల, ముండ్లమూరు మండలాల్లో ఈ నెల 15న రాత్రి నుంచి ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఒక ప్రకటనలో తెలిపారు. అందువల్ల ఆయా మండలాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే అధికారుల ఆదేశాల మేరకు సహాయ శిబిరాలకు వెళ్లాలని కోరారు.

మద్యం దుకాణాల కోసం

బేరసారాలు

- షాపులు పొందిన వారితో సీనియర్ వ్యాపారుల మంతనాలు
- కుదిరితే సిండికేట్‌లోకి.. లేకుంటే నష్టపోతామనే చర్చ
- దుకాణం ఇస్తే రూ.50 లక్షలకు పైగానే ఇస్తామంటూ ఆఫర్లు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మద్యం దుకాణాల కేటాయింపు పర్వం ముగిసింది. ఇప్పుడు మద్యం వ్యాపారంలో అనుభవం ఉన్న ప్రముఖులు కొత్తగా దుకాణాలు దక్కించుకున్న వారితో బేరసారాలు సాగిస్తున్నారు. 'మీ దుకాణం మాకిస్తే రూ.50 లక్షలు ఇస్తాం..' అంటూ ఆఫర్లు పెడుతు న్నారు. మద్యం వ్యాపారంలో అనుభవం లేకుండా దిగితే నష్టపోతారంటూ భయపెడుతున్నారు. సిండికేట్‌లో లేకున్నా వ్యాపారం చేయలేరంటూ బెదరింపులూ అక్కడక్కడా జరుగుతున్నాయి. నిఘా వర్గాల ద్వారా ఈ సమాచారం సిఎంఓకు చేరింది. ఈ వ్యవహారాలపై సిఎం చంద్రబాబు కూడా సీరి యస్‌గా ఉన్నారనే చర్చ సాగుతోంది. కొత్తగా దుకాణాలు వచ్చిన వారిని బెదిరిస్తే ఊరుకోబో మని హెచ్చరించినట్లు సమాచారం. పార్టీ వర్గాల్లోనూ ఇదే చర్చ సాగుతోంది. ఏదేమైనా కొత్తగా దుకాణం పొందిన నేతలు మాత్రం తర్జనభర్జన పడుతున్నారు. ఎమ్మెల్యేల శిబిరాల నుంచి ఒత్తిళ్లు జరిగాయి. దరఖాస్తు పెట్టిన వారిని ముందే పిలిచి తమకు తెలియకుండా ఎలా వేస్తారంటూ కొందరు హెచ్చరించారు. తమకు ▶ 2లో

అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరు.. 3లో

ప్రాథమిక పాఠశాలలో సమస్యల తిష్ట

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని తువ్వపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సమస్యలు తిష్ట వేశాయి. ఈ పాఠశాలలో 1 నుంచి 5 వరకు తరగతులు ఉన్నాయి. 17 మంది విద్యార్థులు పాఠశాలకు వస్తున్నారు. వీరికి ఒక్క ఉపాధ్యాయుడు మాత్రమే తరగతులను బోధిస్తున్నారు. విద్యార్థులు తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ ఐదు తరగతుల విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ పాఠశాలకు ప్రహరీ లేదు, ఆవరణ వెనుక భాగం అంతా పిచ్చి చెట్లతో నిండిపోయింది. విషసర్పాల బెడద ఎక్కువగా ఉంది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు. తాగునీటి కోసం ఏర్పాటు చేసిన మినీ వాటర్ ట్యాంక్‌కు నీరు సరఫరా కాక అలంకారప్రాయంగా దర్శనమిస్తుంది. మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరి అపరిశుభ్రంగా ఉన్నాయి. వాడుకలో లేవు. దీంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. బహిర్భూమికి వెళ్లాలంటే ఇంటికి వెళ్లాల్సిందే. పాఠశాల ముందు తారు రోడ్డు ఉంది. ఈ రోడ్డులో నిత్యం వాహనాలు వస్తూ వెళ్తుంటాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఈ పాఠశాలకు మౌలిక వసతులు కల్పించినట్లయితే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కాలనీవాసులు అంటున్నారు.

బేర'సారా'లు

(మొదటిపేజీ తరువాయి)

తెలియకుండా ఎలా వ్యాపారం చేస్తారో చూస్తామంటూ కూడా కొందరు నేతలు బెదిరించారు. తామూ పార్టీ కోసమే పనిచేశాం కదా? అంటూ కొందరు ఎదురుతిరిగారు. నేతల మాటలు లెక్క చేయకుండా దరఖాస్తులు వేశారు. ఏం జరిగితే అది జరుగుతుందని దుకాణాల కోసం పోటీ పడ్డారు. ఆరంభంలో దరఖాస్తులు తగ్గాయి. ఒక దశలో సింగిల్ దరఖాస్తులు వచ్చినవి పాతిక దుకాణాలకు పైగానే ఉన్నాయి. ఆఖరు నిమిషంలో భారీగా దరఖాస్తులు అందాయి. 3466 ధరఖాస్తులు వచ్చాయి. 171 దుకాణాలకు భారీగానే దరఖాస్తులు అందినట్లు భావిస్తున్నారు. దీంతో ఎమ్మెల్యేలు కూడా ఆఖరులో ఏమీచేయలేక వదిలేశారు. లాటరీలో అదృష్టం వరించినట్లుగానే దుకాణాలు తగిలాయి. దుకాణాల కోసం ఒక్కొక్కరు రెండు, మూడు దరఖాస్తులు వేశారు. పక్క మండలాల్లోనూ వేశారు. ఒక చోట అనేది లేకుండా ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు సిండికేట్‌గా మారిన వారికి ఎక్కువ దుకాణాలు దక్కాయి. మిగతా ఎవరికీ సంబంధం లేకుండా దుకాణాలు పొందిన వారితో ఇప్పుడు సీనియర్ వ్యాపారులు బేరసారాలు పెట్టారు. దీంతో కొత్తగా దుకాణం దక్కించుకున్న నేతలు అమ్మేసుకుంటేనే మేలు అనే అభిప్రాయంలోకి వస్తున్నారు. మండల కేంద్రాల్లో దుకాణం ఇస్తే రూ.50 నుంచి రూ.70 లక్షలు ఇస్తామంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కొత్తగా మద్యం వ్యాపారం చేసి చేతులు కాల్చుకునే కన్నా ఇంత భారీ ఆఫర్ వచ్చినందున అమ్మేసుకోవాలనే ఆలోచనలో కొందరున్నారు. ఎక్కువ మొత్తం అడుగుతున్నారు. దుకాణాల మధ్య ఒప్పందాలు జరుగుతున్నాయి. సిండికేట్‌గా మారిపోతున్నారు. అవగాహన కుదిరిన చోట్ల అందరూ ఒకటై వ్యాపారం చేసేందుకు చర్చలు నడుస్తున్నాయి. విడివిడిగా ఉంటే పోటీలో తక్కువ ధరలకు అమ్ముకోవాల్సి ఉంటుందనే చర్చ నడుస్తోంది. ఇదే జరిగితే భారీగా లైసెన్సు ఫీజులు కట్టి వ్యాపారం చేయలేమంటున్నారు. నష్టపోతామనే చర్చ మద్యం దుకాణాలు పొందిన వ్యాపారుల మధ్య సాగుతోంది. మళ్లీ మద్యం ప్రైవేటు వ్యాపారుల చేతుల్లోకి చేరింది.

పంటలు దెబ్బతినకుండా జాగ్రత్తలు పాటించాలి

హెచ్‌ఒ విష్ణుప్రియ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

అధిక వర్షాల నేపథ్యంలో ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఉద్యాన శాఖ అధికారిని విష్ణుప్రియ తెలిపారు. పంట పొలాల్లో నిలిచిపోయిన నీటిని కాలువలు తీసి బయటకు పంపించాలని, వర్షాలు ఆగిన తర్వాత 2 శాతం యూరియా, 13.0.45 ను పిచికారీ చేసి మొక్కలకు అందించాలన్నారు. పొలాల్లో నీరు నిలబడడం వలన వేరు కుళ్ళు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి లీటర్ నీటికి 3 గ్రాముల కాపర్ అక్సీ క్లోరైడ్ కలిపిన మందు ద్రావణాన్ని వేరు తడిచేలా పోయాలన్నారు. అరటి, బొప్పాయి తోటల్లో చెట్లు పడిపోకుండా ఊతని అందించాలని ఉద్యాన శాఖ అధికారి సూచించారు.

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం:53/2023

కొగటం రామలింగయ్య ..... పిటీషనర్

వర్సెస్

1.రావిపాటి ప్రసాద్ మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

టు,

ఆర్-8, ఇదంకంటి నారాయణ,
తండ్రి: నరసింహులు
నివాసం: టైలర్ కాలనీ,
బేస్తవారిపేట గ్రామం మరియు మండలం,
ప్రకాశం జిల్లా.

పిటీషనర్ మీ పైన పై నెంబరు ఐ.పి.ని పై కోర్టు నందు కేసు దాఖలు చేసి ఉన్నందున ఆ కేసులో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ: 04-11-2024కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా లాయరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 04-11-2024

జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9000450215.

రెడ్ అలర్ట్

(మొదటిపేజీ తరువాయి)

ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లా యంత్రాంగం సర్వసన్నద్ధమై ఉందన్నారు. సోమ వారం ఉదయం 8.30 గంటల నుంచి మంగళ వారం ఉదయం 8.30 గంటల వరకు జిల్లాలో సగటున 51 మిల్లీ మీటర్ల వర్షం కురిసిందన్నారు. శింగరాయకొండ, పొన్నలూరు, ఎన్.జి.పాడు, ఒంగోలు, టంగుటూరు, జరుగుమల్లి, కొండపి, కొత్తపట్నం, సి.ఎస్.పురం, మద్దిపాడు, పొదిలి, తాళ్లూరు, పామూరు, ఎస్.ఎన్.పాడు, పి.సి.పల్లి, ముండ్లమూరు మండలాలలో 80 మిల్లీ మీటర్ల కంటే అధిక వర్షం కురిసిందన్నారు. చీమకుర్తి, మర్రిపూడి, హెచ్.ఎం. పాడు, వెలిగండ్ల, కనిగిరి, కె.కె. మిట్ల, కురిచేడు, దొనకొండ, మార్కాపురం, దర్శి మండలాలలో 40-80 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని కలెక్టర్ వివరించారు. మిగతా మండలాలలో 40 మిల్లీమీటర్ల కన్నా తక్కువ వర్షం కురిసినట్లు తెలిపారు.

18 గ్రామాలపై ప్రభావం..

భారీ వర్షాలు జిల్లాలోని తీరప్రాంతాల మండలాలైన నాగులుప్పలపాడు, ఒంగోలు, కొత్తపట్నం, టంగుటూరు, శింగరాయకొండలలో 18 గ్రామాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని గుర్తించామని కలెక్టర్ తెలిపారు. వీటి పరిధిలోని 54 హాబిటేషన్లలో ఉంటున్న 56,584 మంది ప్రభావితమయ్యే అవకాశం ఉన్నట్లు గుర్తించామన్నారు. ఈ హాబిటేషన్ల పరిధిలో పక్కా గహాలు 9,860, సెమీ పక్కా గహాలు 3,677, కచ్చా ఇళ్లు 1,058 గుర్తించినట్లు తెలిపారు. ఈ మండలాలలో 33 పునరావాస కేంద్రాలను ముందస్తుగా గుర్తించామని, 5 కేంద్రాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. కొత్తపట్నంలో 2, టంగుటూరులో 1, శింగరాయకొండ (పాకల)లో 1, ఎన్‌జిపాడులో 1 పునరావాస కేంద్రం నిర్వహిస్తున్నామన్నారు. ఈ పునరావాస కేంద్రాలలో 214 మందికి ఆశ్రయం కల్పించి నాణ్యమైన భోజనం, తాగునీరు అందిస్తున్నామన్నారు. ఈ కేంద్రాలలో అవసరమైన సదుపాయాలను కల్పించామన్నారు.

జిల్లాకు ఎస్.డి.ఆర్.ఎఫ్. బందం

వర్షాల పరిస్థితిని బట్టి అవసరమైన సహాయక చర్యలలో పాల్గొనేందుకు 30 మందితో కూడిన ఒక ఎస్.డి.ఆర్.ఎఫ్. బందం జిల్లాకు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. వర్షాలవల్ల ఎలాంటి ఇబ్బంది ఎదురైనా ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించేలా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 1077 టోల్ ఫ్రీ నెంబరుతో కంట్రోల్ రూమును ఏర్పాటు చేశామన్నారు. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలవైపు వెళ్లవద్దని ప్రజలకు సూచించారు. అలాంటి ప్రాంతాలలోని కాజ్‌వేలు, బ్రిడ్జిలు, కల్వర్టుల వద్ద ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా ప్రజలను అప్రమత్తం చేసేలా పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్, ఇరిగేషన్ శాఖల సిబ్బందితో ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు కూడా సహకరించి ప్రమాదకర స్థలాలవైపు వెళ్లకుండా, కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్లలో ఉండకుండా దగ్గరలోని పునరావాస కేంద్రాలలో ఆశ్రయం పొందాలని కలెక్టర్ సూచించారు.

రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోయినవి

పెద్దదోర్నాల మండలంలోని రామచంద్రకోట నుంచి వెన్నసుబ్బమ్మ భర్త వీరారెడ్డి మరియు వెన్న మల్లికార్జునరెడ్డి పెద్దదోర్నాలలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (11117) రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు (ఇంటి కాగితాలు) తనఖా పెట్టి లోన్ తీసుకునేందుకు ఆటోలో వస్తుండగా అవి జారి పడిపోయినవి. డాక్యుమెంట్ నెంబర్ 1187/1992, తేది 04-06-1992. కనుక సదురు తెలియజేయుట ఏమనగా ఇందువలన ఈ డాక్యుమెంట్ విషయంలో ఎవరికైనా అభ్యంతరం ఉన్న యడల పెద్దదోర్నాలలో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (11117) బ్రాంచ్ మేనేజర్ గారిని రెండు వారాలలో సంప్రదించి ఆక్షేపణ తెలియజేయ కొరడమైనది. ఈ సమయం తర్వాత ఎటువంటి ఆక్షేపణను అంగీకరించబడదు.

ఇట్లు
వెన్న సుబ్బమ్మ భర్త వీరారెడ్డి
రామచంద్రకోట గ్రామం
పెద్దదోర్నాల మండలం
ప్రకాశం జిల్లా
సెల్ నెంబర్ : 9985325738

CHANGE OF NAME

I, **JAYAVARAPU RANGANADH** (Old Name) S/O **JAYAVARAPU RAMI SETTY,** resident of D.No.26-1-42, Pappu Bazar, Opp.Small Post Office, Ongole, Prakasam District-523001, Andhra Pradesh, India I have changed my name as **JAYAVARAPU RANGANATH** (New Name) S/O. **JAYAVARAPU RAMISETTY,** Hereafter my name is known as **JAYAVARAPU RANGANATH** (New Name) S/O. **JAYAVARAPU RAMISETTY.**

మహారాజశ్రీ మార్కాపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.పి.నెం: 57/2023

జక్కా శ్రీనివాసులు ...... పిటీషనర్

వర్సెస్

అసుల శ్రీనివాసులు మరియు ఇతరులు .... రెస్పాండెంట్లు

టు,

ఆర్-13, జూటూరి చిన్న వెంకటేశ్వర్లు
తండ్రి: పిచ్చి రామయ్య
నివాసం: తిమ్మాపురం గ్రామం,
గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పిటీషనర్ మీ పైన పై నెంబరు ఐ.పి.ని పై కోర్టు నందు కేసు దాఖలు చేసి ఉన్నందున ఆ కేసులో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ: 18-10-2024కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా లాయరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై కేసులో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 18-10-2024

ఎం.వి.నారాయణరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9959110888.

మహారాజశ్రీ మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం: 606/2023

ఆవుల ముసలరెడ్డి .... వాది

వర్సెస్

మార్తల సత్యనారాయణరెడ్డి .... ప్రతివాది

టు,

మార్తల సత్యనారాయణరెడ్డి, తండ్రి: క్రిష్ణారెడ్డి
నివాసం: వై.కొత్తపల్లి గ్రామం,
ఎర్రగొండపాలెం మండలం, ప్రకాశం జిల్లా

వాది మీ పైన బాకీ రాబట్టు నిమిత్తం పై కోర్టు నందు దావా దాఖలు చేసి ఉన్నందున ఆ దావాలో మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తేదీ: 25-10-2024కి వాయిదా వేసి ఉన్నారు. కావున సదరు తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, లేదా లాయరు గారి ద్వారా గానీ శ్రీ కోర్టు వారి ముందు హాజరై పై దావాలో మీ అభ్యంతరములు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

వాయిదా: 25-10-2024

జి.ఎన్.నవీన్‌కుమార్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9000450215.

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్. నెంబర్ 66/2023

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ పొదిలి ... వాది

వర్సెస్

బొజ్జ కొండమ్మ వగైరా ...ప్రతివాదులు

To,

D3) వేశపొగు సలోమి భర్త సాల్మన్,
తండ్రి (లేట్) బొజ్జ దావీదు,
గాయంవారి పల్లి గ్రామం, హనుమంతుని పాడు మండలం, ప్రకాశం జిల్లా.

D5) సిరిగూరి మార్తమ్మ, భర్త గురవయ్య,
తండ్రి బొజ్జ దావీదు, ఓబులక్కపల్లి గ్రామం,
పొదిలి మండలం, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

మీ తండ్రి గారు అయిన బొజ్జ దావీదు తండ్రి గురవయ్య గారు వాది బ్యాంకు నుండి లోను తీసుకొని బాకీ అయి సదరు లోను చెల్లించక మరణించినారు. ఆయన యావదాస్తులు వగైరాలు మీ స్వాధీనంలో ఉంచుకొని అనుభవించుచున్నందు వలన వాది బ్యాంకు వారు సదరు బాకీ వసూలు నిమిత్తం పై కోర్టులో పై నెంబర్ దావా దాఖలు చేసి ఉండి శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను మీకు చేరనందువలన మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తే:18-11-2024ది కి వాయిదా వేసి ఉన్నారు. పై దావాలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల మీరు పై తేదీలో ఉదయం గం.10:30 ని.లకు స్వయంగా గాని లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు పై దావాను మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి

తేదీ:15-10-2024 **ఇట్లు**

ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ, బి.ఎల్,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ :9440202059

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

ఓ.యస్.నెంబర్ 120/2024

ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, పొదిలి ... వాది

వర్సెస్

1. ధర్నాసి అంజయ్య, ధర్నాసి రామారావు ... ప్రతివాదులు

To,

D1) ధర్నాసి అంజయ్య తండ్రి చెన్నయ్య,
గోసుకొండ అగ్రహారం గ్రామం,
మర్రిపూడి మండలం, ప్రకాశం జిల్లా.

జనరల్ నోటీసు

మీరు వాది బ్యాంకు వద్ద లోను తీసుకొని బాకీ అయి ఉండి ధర్నాసి రామారావు కో-అబ్లిగెంటిగా ఉండి వాది లోను బాకీ వసూలు చేసుకోను నిమిత్తం దావా దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు మీకు ఎన్ని మార్లు నోటీసులు పంపించినను సదరు నోటీసు మీకు చేరి ఉండలేదు. పై దావాను మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు తే:04-11-2024ది కి వాయిదా వేసి ఉన్నారు. పై నెంబరు దావాలో మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల మీరు తే.04-11-2024దిన ఉదయం గం.10:30 ని.లకు మీరు స్వయంగా గాని, లాయర్ గారి ద్వారా గాని శ్రీ కోర్టు వారి ముందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు పై నెంబరు దావాను మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

పొదిలి

తేదీ:15-10-2024 **ఇట్లు**

ఉడుముల లక్ష్మిరెడ్డి, బి.ఏ, బి.ఎల్,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి ప్రకాశం జిల్లా.
సెల్ :9440202059

రేపల్లె పురపాలక సంఘము

ఇ-ప్రొక్యూర్మెంట్ షార్ట్ టెండర్ నోటీసు

రేపల్లె పురపాలక సంఘములో సాధారణ నిధుల నుండి 2వర్క్ ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ ప్లాట్‌ఫమ్ పై టెండర్లు ఆహ్వానించడమైది. సదరు టెండర్లు సంబందించిన వివరములు వెబ్‌సైట్ నందు చూడవచ్చును.

ఎస్టిమేట్ విలువ	: రూ.09.15 లక్షలు
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ప్రారంభం తేది	: ది.15-10-2024 సా.గం.05.00ల నుండి
బిడ్ డాక్యూమెంట్లు డౌన్ లోడ్ ముగింపు తేది	: ది.22-10-2024 సా.గం.05.00ల వరకు
బిడ్ దాఖలు ముగింపు తేది	: ది.22-10-2024 సా.గం.05.30ల నుండి
బిడ్ ఓపెన్ చేయు తేది	: ది.22-10-2024 సా.గం.05.40ల నుండి

(ఆర్.ఓ.సి.నెం.399/2024/ఇ1)

కమీషనర్
రేపల్లె పురపాలక సంఘము

పునరావాస కేంద్రాల్లోని వారికి

నాణ్యమైన భోజనం అందించాలి : కలెక్టర్

ప్రజాశక్తి- కొత్తపట్నం

పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు మెరుగైన వసతులతో పాటు నాణ్యమైన భోజనాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కొత్తపట్నం జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను మంగళవారం రాత్రి కలెక్టర్ సందర్శించారు. తొలుత జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాన్ని సందర్శించారు. అక్కడ ఆశ్రయం పొందుతున్న వారితో మాట్లాడి అక్కడి వసతులు, భోజన సదుపాయాలను గురించి అడిగితెలుసుకున్నారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస శిబిరాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రజలకు ఎలాంటి లోటు రాకుండా చూడాలన్నారు. జూనియర్ కళాశాలలో 40 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 35 మంది ఆశ్రయం పొందుతున్నారని, వీరి కోసం 24 గంటలూ వైద్య సేవలు అందించేలా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తహశీల్దారు మధుసూధన రావు జిల్లా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ వెంట ఒంగోలు ఆర్‌డిఒ లక్ష్మి ప్రసన్న,తహశీల్దారు మధుసూదన్‌రావు, ఆర్‌ఐ వరకుమార్ ,ఎఎస్ఒ కోటేశ్వరరావు,విద్యుత్ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్ఒలు, వైద్యఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

తహశీల్దారుతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

శంకుస్థాపనలో మండవ జయంత్‌బాబు

కాలువల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మద్దిపాడు

పల్లెపండుగ కార్యక్రమములో భాగంగా మండలపరిధి లోని సీతారామపురం రాజుల కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. రూ.10 లక్షల సైడు కాలువల నిర్మాణానికి టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మండవ శివానందరావు, ఎంపిడిఒ జ్యోతి, తహశీల్దారు సుజన్ కుమార్, నాయుకలు మారెళ్ల హరికుమార్, మండవ గోపి చంద్, తొర్రికొండ కిరణ్, సమాంతపూడి కష్ణం రాజు, మండవ కోటేశ్వరరావు, మారెళ్ళ వెంకటరావు, గోరంట్ల అనిల్ కుమార్, కొండ్రగుంట రమేష్ , చింతల శ్రీనివాసరావు, కడియాల రఘుబాబు, పి.షరీఫ్, కె.తేజ, ఎం.తేజా, ఎం.గౌతమ్, పి.అక్బర్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న న్యాయవాది ధనలక్ష్మి

న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

న్యాయ వ్యవస్థలో మహిళలకు సమానమైన అవకాశాలు ఉన్నాయని, వాటిని గుర్తించి తమ న్యాయపరమైన హక్కులు పొందాలని సీనియర్ న్యాయవాది ధనలక్ష్మి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సమైఖ్య వెలుగు ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు జాతీయ మహిళా కమిషన్ సంస్థ ఆధ్వర్యంలో 'విధాన్ సే సమాధాన్' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈసందర్బంగా ధనలక్ష్మి మాట్లాడుతూ పని ప్రదేశాలలో మహిళలపై జరుగుతున్న లైంగిక దోపిడీ గురించి మరియు వాటి నివారణ కోసం యాజమాన్యాలు ఏర్పాటు చేయాల్సి సంఘాలు, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహిళలకు అందించే ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం నరసింహారావు, ఎపిఎం నరేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రహదారి..

ప్రజాశక్తి-చీమకుర్తి

మండల పరిధిలోని రామతీర్థం, ఎల్లయ్య నగర్ మధ్యలో రాజు గారి పెట్రోల్ బంకు సమీపంలో ఒంగోలు-కర్నూల్ రహదారి దుస్థితి అధ్వానంగా తయారైంది. సుమారు అర కిలోమీటర్ మేర రహదారి ధ్వంసమై గోతుల మయంగా మారింది. ఈ రహదారిపై నిత్యం గ్రానైట్, కంకర తరలించే భారీ డంపర్లు, కార్లు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఇది ఒంగోలు నుంచి కర్నూలు మరియు ఇతర రాష్ట్రాలకు వెళ్లే రాష్ట్ర రహదారి కావడంతో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు సైతం నిత్యం తిరుగుతూ ఉంటారు. ప్రతి రోజూ ఈ రోడ్డును చూస్తూ వెళుతుంటారే తప్ప, మరమ్మతుల గురించి పట్టించుకున్న నాథుడే కనిపించడం లేదు. ఇటీవల జిల్లా కలెక్టర్ ఈ రోడ్డు పరిస్థితిని పరిశీలించారు. మరమ్మతులు చేయించాలని ఉన్నతాధికారులకు సూచించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా తయారైంది. రహదారిపై గుంతల్లో నీరు చేరింది. దీంతో గుంతలు కానరాక వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

గుంతల మయంగా మారిన రహదారి

రూ.20 లక్షల నగదు గోల్‌మాల్

పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళలు

ప్రజాశక్తి-టంగుటూరు

డ్వాక్రా మహిళలకు సంబంధించిన రూ.20 లక్షల నగదు గోల్‌మాల్ అయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తమకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత మహిళలు మంగళవారం రాత్రి పోలీస్‌స్టేషన్ వద్ద గుమిగూడారు. అందిన వివరాల ప్రకారం...జరుగుమల్లి గ్రామానికి చెందిన డాక్రా గ్రూపు మహిళలు ప్రతి నెలా బ్యాంకు కట్టేందుకు విఒఎ చేతికి నగదు అందజేస్తున్నారు. విఒఎ గత కొన్ని నెలలుగా బ్యాంకులో నగదు చెల్లించలేదు. ఈ క్రమంలో తాము ఇచ్చిన నగదుకు సంబంధించిన రసీదులు ఇవ్వాలని విఒఎను డ్వాక్రా మహిళలు కోరారు. అయితే ఆమె రసీదులు ఇవ్వలేదు. అనుమానంతో బాధిత మహిళలు బ్యాంకుకు వెళ్లి పరిశీలించగా విఒఎ నగదు జమచేయలేదని తెలిసింది. దీంతో బాధితులు జరుగుమల్లి పోలీసు స్టేషను వద్ద గూమి కూడారు. వెలుగు కార్యాలయానికి చెందిన ఓ అధికారి అండదండలతోనే విఒఎ తమ నగదును కాజేసినట్లు ఆరోపించారు. తమ నగదు కాజేసిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.

పోలీసుస్టేషన్ వద్ద గుడిగూడిన డ్వాక్రా మహిళలు

పశువులకు టీకాలు వేయించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

పశువులలో దొమ్ము రోగం వ్యాధి నివారణకు శరవేగంగా టీకాలు వేయాలని పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ బేబీరాణి పశువైద్యులకు సూచించారు. మండల పరిధిలోని జమ్ములపాలెంలో పశువులకు దొమ్ము రోగం వ్యాధి రాకుండా హెచ్‌ఎస్ వ్యాక్సిన్ మంగళవారం వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బేబిరాణి మాట్లాడుతూ పశువులను వర్షానికి తడవ కుండా షెడ్లను నిర్మించుకోవాలన్నారు. దూడలకు, పశువులకు వ్యాక్సిన్ వేయించుకోవాలని పశుపోషకులకు సూచించారు. పశువులకు పాకలు లేని రైతులు గోకులం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వర్షాకాలంలో పశువులలో వచ్చే దొమ్ము రోగం పట్ల పాడి రైతులు జాగ్రత్త పాటించాలన్నారు. అనంతరం గోకులం షెడ్లకు ఎంపికైన రైతులతో ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎడి సుధీర్‌బాబు, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-టంగుటూరు

రైతులకు వ్యవసాయంలో నూతన సాంకేతిక మెలకువలు తెలియజేస్తూ సాగు ఖర్చులు తగ్గించి నికర ఆదాయాన్ని పెంచడం కోసమే పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎఒ స్వర్ణలత తెలిపారు. అధికారులు తెలిపారు. మండల పరిధిలోని మర్లపాడు, కందులూరు గ్రామ రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ, అనుబంధశాఖల తో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మర్లపాడు గ్రామంలో రైతులు సాగు చేసిన మినుము పంటను పరిశీలించారు. రైతులకు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి తేజ పశు సంవర్ధక శాఖ గ్రామ సహాయకుడు వై. శివ, గ్రామ వ్యవసాయ సాయకులు ఎ. శ్రీనివాస రెడ్డి, కందులూరు ఉద్యాన సహాయకురాలు సిహెచ్. సుజాత, వ్యవసాయ విస్తరణ అధికారి .వెంకటేశ్వర్లు, పశువర్ధక శాఖ సహాయకుడు కిషోర్, ప్రకతి వ్యవసాయ సిబ్బంది , మర్లపాడు సర్పంచి తాళ్లూరి . ఆశీర్వాదం, కందులూరు సర్పంచి పసుమర్తి ఈశ్వరమ్మ,. బసవయ్య , రామరాజు పాల్గొన్నారు.

ఎడ్లూరుపాడులో...

జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమానిన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన కంది పంటను శింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు నిర్మల కుమారి పరిశీలించారు. వర్షాలకు కంది పంట దెబ్బతినకుండ తీసుకోవాల్సిన చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి జహీర్, పశు సంవర్ధక శాఖ సిబ్బంది రవి, రైతులు పాల్గొన్నారు

కొండపి : మండల పరిధిలోని పెరిదేపి, ముప్పరాజుపాలెం గ్రామాల్లో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ విజయకుమార్ మాట్లాడుతూ రబీ సీజన్‌లో శనగ పంట వేసే రైతులకు 25శాతం రాయితీపై శనగ విత్తనాలు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యమ్రంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె. శ్రీకాంత్, మహేష్, టి.వెంకటనారాయణ, ఎఇఒ తేజస్విని, పశు సంవర్ధక సహాయకుడు టి.నాగరాజు, రైతులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని రాపర్ల, మాచవరం గ్రామాలలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆద్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఎఒ పి.వెంకట్రావు మాట్లాడుతూ రైతులు సాగు చేసిన పంటకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఉద్యానవన శాఖ అధికారి ప్రత్యూష మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు మిరప పంట దెబ్బ తినకుండా నీటిని బయటకు పంపాలన్నారు. మొక్క మొదలులో 30 కేజీల యూరియా మరియు 20 కేజీల పోటాష్ వేయాలని సూచించారు.

సోనా బోట్ల హల్‌చల్

ప్రజాశక్తి-శింగరాయకొండ : తుఫాను తీవ్రత ఎక్కువగా ఉంటుందని, మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లవద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. దీంతో మత్స్యశాఖ అధికారులు సముద్రంలోకి వేటకు వెళ్లకుండా మత్స్యకారులను అప్రమత్తం చేశారు. అయితే తమిళనాడు రాష్ట్రంలోని కడలూరుకు చెందిన నాలుగు సోనా బోట్లు మంగళవారం ఇక్కడికి వచ్చి హల్‌చల్ చేశాయి. ఆ బోట్ల గురించి అధికారులు పట్టించుకోలేదు. తుఫాను హెచ్చరిక నేపథ్యంలో తమను వేటకు వెళ్లనీయలేదని, కడలూరు సోనా బోట్లు ఇక్కడికి వచ్చి వేట సాగించి తమ కడుపు కొడుతుంటే అధికారులు పట్టించుకోలేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ఇటీవలల మత్స్యకారులు పడుతున్న ఇబ్బందులపై సోనా బోట్ల సమస్యపై జిల్లా కలెక్టర్, ఎస్‌పితో చర్చించారు. సోనా బోట్ల వ్యవహారంపై కూటమి ప్రభుత్వం ఏదో ఒక నిర్ణయం తీసుకొని రాష్ట్రంలోని మత్స్యకారులకు అన్యాయం జరగకుండా చూస్తామని మంత్రి ఇటీవల మత్స్యకారులకు తెలిపారు. అధికార యంత్రాంగం సోనా బోట్ల వ్యవహారంలో గట్టి నిర్ణయం తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

చేనేతలకు బియ్యం అందజేస్తున్న ఎంఎల్ఎ ఆనందబాబు

చేనేత కార్మికులకు బియ్యం పంపిణీ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో కురసిన భారీ వర్షాలకు మగ్గం గుంటలోకి నీరు చేరి ఉపాధి కోల్పోయిన చేనేత కార్మికులకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా 10కేజీల బియ్యం మంజూరు చేయగా శాసన సభ్యులు నక్కా ఆనందబాబు చేతుల మీదగా మంగళవారం అందజేశారు. కార్మికులు 20రోజులకుపైగా పని లేక వర్షాలకు మగ్గం గటల్లో నీరు చేరి నేత పని సాగక నానా అవస్థలు పడ్డారని తెలిపారు. ఎంఎల్ఏ ఆదేశాల మేరకు రెవెన్యూ, చేనేత శాఖల ఆధ్వర్యంలో పరిశీలన జరిపి జాబితాను సిద్ధం చేశారు. ఐలవరంలో 449, అద్దేపల్లి 20, భట్టిప్రోలు 95 మగ్గాల్లోకి నీరు చేరినట్లుగా గుర్తించారు. మొత్తం 564మంది చేనేత కార్మికులకు ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి, తహశీల్దారు మేక శ్రీనివా సరావు, ఎంపిడిఒ ఎస్వి రమణ, నాయకులు మాచర్ల నాగ రాజు, తూనుగుంట్ల సాయి బాబా, వామనపల్లి కోటేశ్వ రరావు, దీపాల ప్రసాద్, పులిమి డోలా శివ కుమార్, డిఒ పడమట వెంకటరావు, సొసైటీ అధ్యక్షులు యశోద కృష్ణ, ఈడే శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మగ్గం గుంటలో నీటిని తోడుతున్న కార్మికుడు

చేనేతలకు పరిహారం ఇవ్వాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

గత రెండు నెలలుగా భారీ వర్షాలకు చేనేత కార్మికుల మగ్గం గుంటలో నీరు చేరి ఉపాధిని కోల్పోయిన కార్మికులకు మంగళగిరి తరహాలో నష్ట పరిహారం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు మురుగుడు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బీసీ కాలనీలో మగ్గగుంటలో చేరిన వర్షం నీటిని ఆయన పరి శీలించారు. నేత పని తప్ప మరో పని చేతకాని చేనేత కార్మి కులకు ప్రభుత్వం 10కేజీల బియ్యం అందజేసి చేతులు దులుపుకోవడం సరైనది కాదన్నారు. నెల రోజులకుపైగా పనులు లేక కార్మికులు పస్తులు ఉన్నారని అన్నారు. అలాం టి చేనేత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవడంలో విఫలమైం దని అన్నారు. ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు బట్టు నాగమల్లేశ్వరరావు, ఆకురాతి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - చీరాల

తహశీల్దారు గోపి కృష్ణ

బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి కారణంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు గోపి కృష్ణ సూచించారు. వాడరేవు, రామా పురం, పొట్టి సుబ్బయ్యపాలెం, కటారిపాలెం సముద్రతీర ప్రాంతంతో పాటు లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసి సురక్ష ప్రాంతాలకు తరలించారు. వేటకు వెళ్లరాదని మత్స్యకారులకు సూచించారు. అప్పటికే వేటకు వెళ్ళిన బోట్లను వెనక్కి రప్పించినట్లు తెలిపారు. పాఠశాలలకు సెలవు ప్రకటించి విద్యార్థులను ఇళ్లకు పంపించారు. తహశీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హెల్ప్ లైన్ అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ నెల 16వరకు పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు.

'పల్లె పండుగ'తో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్

శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్

శంకుస్థాపన చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ కొండయ్య

ప్రజాశక్తి - మేదరమెట్ల

పల్లె పండుగలో భాగంగా కొరిశపాడు మండలంలోని పమిడిపాడు ఎస్సీ కాలనీలో రూ.40లక్షలతో సిసి రోడ్లు, మురుగు కాలవల నిర్మాణం పనులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని నిర్వీర్యం చేసిందని అన్నారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం నిధులు కేటాయించి రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం వంటి అభివృద్ధి పనులు చేయడానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. గత ప్రభుత్వానికి తమ ప్రభుత్వానికి ఉన్న తేడా గమనించవచ్చని అన్నారు. పంచాయితీ పరిధిలోని కనగారివల్లపాలెం, మాలంపట్టివారిపాలెం, కృష్ణంరాజుపాలెం గ్రామాల్లో నీటి వసతి తక్కువగా ఉందని, దానిపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. కనగాలవారిపాలెం గ్రామస్తులు బస్సు షెల్టర్ నిర్మించాలని కోరారు. ఈ పనులన్ని చేయిస్తానని హామీ ఇచ్చారు. జాయింట్ కలెక్టర్ ప్రక్కర్, ఆర్డిఓ డి అఖిల, ఎలక్ట్రికల్ ఈఈ మస్తానయ్య, జివి సుబ్బారెడ్డి, ఎంపిడిఒ రాజ్యలక్ష్మి, ఎంపిపి సాదినేని ప్రసన్నకుమారి, సిఐ మల్లి కార్జునరావు, హౌసింగ్ ఎఇ నటరాజ్, పంచాయతీరాజ్ ఎఇ ప్రసాదరావు, టిడిపి మండల అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ, రావి శ్రీధర్ పాల్గొన్నారు.

రేపల్లె : గ్రామ స్వరాజ్యమే కూటమి ప్రభుత్వ ఆశయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. మండలంలోని వేజెండ్లవారిలంక, బేతపూడి గ్రామాల్లో అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల అభివృద్ధికి ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ పథకం క్రింద 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.4500కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం గ్రామాల అభివృద్ధితోనే సాధ్యమవుతుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణతో పనులు చేస్తున్నట్లు చెప్పారు. గత పాలకులు గ్రామాల అభివృద్ధిని వదిలేశారని అన్నారు. గ్రామాల్లో కుంటుబడిన అభివృద్ధిని ఆగస్టు 23న ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించి సమస్యలు గుర్తించినట్లు తెలిపారు. పంచాయతీలను నిర్వీర్యం చేసి సర్పంచులు భిక్షాటన చేసేలా వైసిపి చేసిందని ఆరోపిం చారు. జగన్ పాలనలో తట్ట మట్టి కూడా వేయకుండా పంచాయతీ నిధులను దారి మళ్లించారని అన్నారు. రేపల్లె నుండి పల్లపట్ల మీదుగా నిజాంపట్నం ఆర్ అండ్ బి రహదారిని వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ జె వెంకట మురళి, ఆర్డిఓ రామలక్ష్మి, ఎంపిడిఒ ఎం శోభారాణి పాల్గొన్నారు.

వేటపాలెం : రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా పల్లె పండుగ నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఏ కొండయ్య తెలిపారు. కొత్తపేట, చల్లారెడ్డిపాలెం పంచాయితీల్లో పల్లె పండుగ కార్యక్రమం మంగళవారం శంకుస్థాపన చేశారు. 33పనులను రూ.186.43లక్షలతో పనులు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొత్తపేటలో మూడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంతో పల్లె పండుగను సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఒకే రోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించి అభివృద్ధి పనులకు తీర్మానాలు చేయడం చరిత్రాత్మకం అన్నారు. రూ.4,500కోట్లతో 30వేల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సంక్రాంతి లోపు గ్రామాల్లో 3వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు పూర్తిచేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. ఎంపిడిఒ ఎం రాజేష్ బాబు, పంచాయతీ ప్రత్యేక అధికారి స్వర్ణ శేషయ్య, ఎపిఒ దాసు, ఎపిఎం అంజిబాబు, పంచాయతీ కార్యదర్శులు బి రమేష్ బాబు, వి రామ్మోహనరావు పాల్గొన్నారు.

సంతమాగులూరు : గ్రామాలను అభివృద్ధి చేయడమే పల్లె పండుగ, పంచాయితీ వారోత్సవాల లక్ష్యమని ఎంపిపి ఎనుబర్ల ఎలమంద అన్నారు. మండలంలోని పుట్టావారి పాలెంలో పల్లె పండుగ, పంచాయితీ వార్షికోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో రూ.12.30లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టబోయే అంతర్గత సిమెంట్ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సర్పంచి సన్నెబోయిన గురు యాదవ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సారథ్యంలో కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తుందని అన్నారు. ఎంపిడిఒ జ్యోతిర్మయి, పంచాయతీరాజ్ ఎఇ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి సయ్యద్ బాజీ, మాజీ ఎంపిపి సన్నె బోయిన ఏడుకొండలు, ఎపిఒ సురేష్, ఇంజనీర్ అసిస్టెంట్ ఆంజనేయులు, మాదాల సుబ్బారావు, సన్నెబోయిన వెంకటేశ్వర్లు, సింబోతుల వీరయ్య పాల్గొన్నారు.

పంగులూరు : పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు మండలంలోని రేణింగవరంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ స్వరూపరాణి మాట్లాడుతూ పల్లె పండగ ద్వారా వచ్చే నిధులతో గ్రామంలో అనేక అభివృద్ధి పనులు నిర్వహించుకోవచ్చని తెలిపారు. గ్రామంలో సిమెంట్ రోడ్డుకు తెలుగుదేశం నాయకులు బోరెడ్డి ఓబులురెడ్డి శంకుస్థాపన చేశారు. గతంలో 2014 నుండి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో గ్రామంలో అన్ని సిమెంట్ రోడ్లు వేసామని తెలిపారు. తరువాత మళ్ళీ ఇప్పుడు రూ.10లక్షల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. రూ.10లక్షల వ్యయంతో మరో గ్రావెల్ రోడ్డు కూడా మంజూరైందని తెలిపారు. రూ.2.30లక్షలతో షెడ్డు మంజూరైందని తెలిపారు. రానున్న ఐదేళ్లలో గ్రామంలో సమస్యలు అన్నీ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ద్వారా పరిష్కరించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ లామ్ సునీత, ఆర్డబ్ల్యూఎస్ ఎఇ శివయ్య, పంచాయతీరాజ్ ఎఇ హనుమంతరావు, హౌసింగ్ ఎఇ కిషోర్ కుమార్, ఎపిఒ సంతోషమ్మ పాల్గొన్నారు.

యద్దనపూడి : మండలంలోని సూరవరపుపల్లి, అనంతవరం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మహ్మద్ అఖీబ్ జావేద్ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. మౌలిక సమస్యలను గుర్తించి పరిష్కరించనున్నట్లు తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా సూరవరపుపల్లిలో రెండు గోకులాలు, అనంతవరంలో రూ.25లక్షలతో సిసి రోడ్డు, మూడు గోకులాలకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో నాయకులు కోయ సతీష్, తారక, పంచాయతీ కార్యదర్శి రాణి, పిఆర్ అధికారులు, ఎన్ఆర్ఇజిఎస్ అధికారులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అద్దంకి : పంచాయతీల అభివృద్ధితో రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎంపిడిఒ శింగయ్య అన్నారు. మండలంలోని మైలవరం, ఉప్పలపాడు, వెంపరాల గ్రామాల్లో పల్లె పండుగ వారోత్సవాలు మంగళవారం నిర్వహించారు. ఎంపిడిఒతోపాటు, యు పిఆర్డి, ఎపిఒ, ఆయా గ్రామాల సర్పంచులు, తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు. సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.50లక్షల విలువైన అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు.

మార్టూరు : మండలంలోని బొబ్బేపల్లి, రాజుగారిపాలెం, లక్కవరం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ వై శ్రీనివాసరావు, ఈఒఆర్డి రామాంజనేయులు, ఆయా గ్రామాల సర్పంచులతో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

చీరాల : గడిచిన ఐదేళ్లలో వైసిపి విధ్వంస పాలన కొనసాగించిందని, ప్రజల ఆశీర్వాదంతో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందని ఎంఎల్ఏ కొండయ్య అన్నారు. పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు కొత్తపేటలో మంగళవారం నిర్వహించారు. అభివృద్ధి పనులను ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. గ్రామసభల్లో ఆమోదించిన 30వేల పనులు నేటి నుంచి ప్రారంభమైనట్లు తెలిపారు. కొత్తపేటలో రూ.13లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి స్వర్ణ శేషయ్య, కార్యదర్శి బి రమేష్ బాబు పాల్గొన్నారు.

వేమూరు : మండలంలోని పెరవలిపాలెం, పెరవలిచావలి గ్రామాల్లో పల్లె పండగలో భాగంగా శాసన సభ్యులు నక్కా ఆనందబాబు వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఐదేళ్ళు అభివృద్ధి కుంటుబడిందని ఆరోపించారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పల్లె పండుగ కార్యక్రమాలు పండగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

భట్టిప్రోలు : మండలంలోని ఐలవరంలో ప్రధాన రహదారి నిర్మాణానికి శాసన సభ్యులు నక్క ఆనందబాబు మంగళవారం శంకుస్థాపన చేశారు. గ్రామంలోని జెడ్పి ఉన్నత పాఠశాల నుండి అంకమ్మ గుడి వరకు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన రూ.50 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలి పారు. ఎంపిడిఒ ఎస్వి రమణ, తహశీల్దారు మేక శ్రీని వాసరావు, జడ్పిటిసి ఉదయ భాస్కరి, పిఒపిఆర్డి ఊహ రాణి, ఎపిఒ శివ పార్వతి, ఎటిఎం శ్రీమన్నారాయణ, మాచర్ల నాగరాజు, సాయిబాబా, వాకా శేషుబాబు, దీపాల ప్రసాదు, వామనపల్లి కోటేశ్వరరావు, అనగాని ఏడుకొం డలు, డిఒ పడమట వెంకటరావు, సర్పంచి మాచర్ల కోటేశ్వరరావు, ఎంపిటిసి మురుగుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న మార్టూరు ఎంపిడిఒ వై శ్రీనివాసరావు

శంకుస్థాపన చేస్తున్న పంగులూరు నాయకులు ఓబులురెడ్డి


శంకుస్థాపన చేస్తున్న యద్దనపూడి ఎంపిడిఒ మహ్మద్

పొంగిన వాగులు..

- నిలిచిన రాకపోకలు
- నీటమునిగిన పంటలు
- ఇళ్లలోకి చేరిన వరద నీరు
- తీరంలో ఎగసిపడుతున్న అలలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

అల్పపీడన ప్రభావంతో గత రెండు రోజులుగా భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. పలు చోట్ల రాకపోకలు స్తంభించాయి. వాగులు వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకు గరయ్యారు. భారీగా నీరు చేరడంతో మెట్టపొలాలు చెరువులను తలపిస్తున్నాయి పంటలన్నీ నీటమునిగాయి. గ్రామాల్లోని చెరువులు పూర్తి స్థాయిలో నిండాయి. ఉప్పుగుండూరు నాగన్న వాగు పొంగి ప్రవహిస్తోంది. ఉప్పుగుండూరు-మాచవరం గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు ,కొంగలివాగు పొంగి ప్రవహించాయి. మట్టిగుంట వద్ద ఉన్న హనుమాపురం వాగు ,కొత్తకోట వాగు పొంగి ప్రవహించాయి. ఉప్పుగుండూరులోని రెండు చెరువులు నిండాయి. ఉప్పుగుండూరు ఎస్‌టి కాలనీ , పరబీడుకాలనీ , అంబేద్కర్ నగర్‌లోకి వరద నీరు చేరింది. ఇళ్లలోకి నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులకువ గురయ్యారు. నీటి ముగిన అంబేద్కర్ నగర్‌లో ఎంపిడిఒ వై. మహలక్ష్మి, సర్పంచి దేవరకొండ జయమ్మతో కలిసి పర్యటించారు. కాలనీల్లోకి చేరిన నీటిని బయటకు పంపేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

శింగరాయకొండ : బంగాళాఖాతం ఏర్పడిన అల్పపీడను ప్రభావంతో మంగళవారం వరకూ వర్షం ఎడతెరిపి లేకుండా కురిసింది. మధ్యాహ్నం నుంచి వర్షం తగ్గినప్పటికీ సముద్ర తీరంలో అలలు ఎగసి పడుతున్నాయి. అలల తాడికి నురుగలు వస్తున్నాయి. చెన్నైలో కురుస్తున్న భారీ వర్షాలకు కారణంగానే అల్ప పీడన ప్రభావం, ఇక్కడ అలలు తాకిడి వల్లే నురగలు వస్తున్నట్లు మత్స్యకారులు చెబుతున్నారు.

చీమకుర్తిలో రహదారిపై చేరిన వర్షపు నీరు

వర్షం కారణంగా మత్స్యకారులు కూడా రెండు రోజుల నుంచి వేటకు వెళ్లలేదు. వర్షం కారణంగా మండల పరిధిలోని కొన్ని చెరువులకు నీరు చేరింది. దీంతో రైతులు వరి నారుమడులు పోసేందుకు సిద్ధమవుతున్నారు.

చీమకుర్తి : గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. గ్రానైట్ క్వారీల్లో పెద్దఎత్తున వర్షపు నీరు చేరింది. దీంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి. 120, 150, 100 హెచ్‌పి మోటార్లు ఏర్పాటు చేసి నీటిని బయట పంపుతున్నారు. రామతీర్థం ఎల్లయ్య నగర్ సమీపంలోని పెట్రోల్ బంకు సమీపంలో ఒంగోలు-కర్నూలు రోడ్డుపై దాదాపు 3 అడుగుల ఎత్తున నీరు నిలిచింది. దీంతో వాహనాల రాకపోకలు ఇబ్బందిగా మారింది.

నాగులుప్పలపాడులో నీట మునిగిన మిర్చి పంట

కొండపి : వర్షాల కారణంగా మండల పరిధిలోని కొన్ని గ్రామాల్లో మిరప తోటలు నీట మనిగాయి. మునిగింది. సోమవారం సాయంత్రానికి మండలంలో 78.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మంగళవారం.8 మి.మీ వర్షపాతం నమోదైంది. మండలంలో 86 హెక్టార్లఓ మిరప పంట సాగులో ఉన్నటుల ఎఒ విజయకుమార్ తెలిపారు. మిరప పంట నీట మునగడంతో రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారు. కంది పంటఉరకెత్తి నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శింగరాయకొండ మండలం పాకల వద్ద ఎగసి పడుతున్న అలలు

చీమకుర్తిలో గ్రానైట్ క్వారీలోకి చేరిన నీరు

నాగులుప్పలపాడులో చెరువులను తలపిస్తున్న పొలాలు

ముప్పవరం- లక్ష్మీపురం మధ్య 'ముసి' పై నేల చప్టా నిర్మించాలి

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలం ముప్పవరం, టంగుటూరు మండలం లక్ష్మీపురం మధ్య ముసి ఏరుపై నేల చప్టా నిర్మాణం చేపట్టాలని సిపిఎం నాయకుడు కెజి. మస్తాన్ డిమాండ్ చేశారు. టంగుటూరు మండలంలోని కొన్ని గ్రామాల నుంచి కొండేపికి చేరుకునేందుకు, ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేందుకు ముప్పవరం- లక్ష్మీపురం గ్రామ మధ్య ఉన్న ముసి ఏటిపై నేల బ్రిడ్జి నిర్మించాల్సి అవసరం ఉందన్నారు. ఇక్కడ నేల చప్టా నిర్మిస్తే ఒంగోలు నుంచి కొణిజేడు, పొందూరు నుంచి ముప్పవరం మీదుగా కొండపి చేరుకోవడానికి సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. రైతులు ఎరువులు, పురుగుమందులు నిత్యావసరాలు తెచ్చుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు వెంటనే స్పందించి నేల చప్టా నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వివాహవేడుకల్లో దామచర్ల సత్య

వివాహ వేడుకల్లో సత్య

ప్రజాశక్తి-టంగుటూరు

జరుగుమల్లి మండలం దావగూడూరు గ్రామంలో టిడిపి నాయకుడు దామచర్ల శ్రీనివాసరావు-అరుణ దంపతుల కుమార్తె హరిత వివాహ వేడుకలు మంగళవారం నిర్వహించారు. జరిగాయి. ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చెర్మన్ దామచర్ల సత్య పాల్గొని నూతన వధువును ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దావగూడూరు మాజీ సర్పంచి చదలవాడ బ్రహ్మేంద్రం, టిడిపి అధ్యక్షుడు కొరిమెళ్ళ వెంకట స్వామి,నాయకులు కొరిమెళ్ళ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ధర తగ్గింది.! నాణ్యతేదీ.?

రైతుబజార్‌లో విక్రయానికి ఉంచిన నాసిరకం ఉల్లి

నాణ్యత లేని టమోటాలు

నిత్యావసరాల ధరలు అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి తగ్గింపు ధరలకే కొన్ని సరుకులను రైతుబజార్లలో అందుబాటులో ఉంచింది. జిల్లావ్యాప్తంగా రెవెన్యూ అధికారులు ఈ నెల 11న ఈ సరుకుల విక్రయ కేంద్రాలను ప్రారంభించారు. టమోటా కిలో రూ.40, ఉల్లి కిలో రూ.35, పామాయిల్ రూ.110, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124కే ఇచ్చేలా ధరలు నిర్ణయించారు. తొలిరోజు నాణ్యమైన సరుకునే పంపిణీ చేసినా.. ప్రస్తుతం రైతుబజార్లలో విక్రయించే సరుకుల్లో నాణ్యత కొరవడింది. ఉల్లిపాయలు కిలో కొంటే అందులో సగం కుళ్లిపోయినవే వస్తున్నాయి. కుకింగ్ ఆయిల్స్‌కు సంబంధించి తొలిరోజు మెజారిటీ ప్రజలు వాడే కంపెనీల ఆయిల్స్ విక్రయించారు. కానీ తర్వాత ఇతర కంపెనీల ఆయిల్స్‌ను రైతుబజార్లలో ఉంచారు. దీంతో వీటిని కొనుగోలు చేసేందుకు ప్రజలు ఆసక్తి చూపడం లేదు. టమోటాలు రూ.45కి విక్రయించేవి నాణ్యంగా లేకపోవడంతో పక్కన షాపుల్లో రూ.60-రూ.70 పెట్టి జనం కొనుగోలు చేసున్న పరిస్థితి ఉంది. ఉన్నతాధికారులు స్పందించి.. తగ్గింపు ధరలకు నాణ్యమైన సరుకులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు ఫొటోగ్రాఫర్

తొలిరోజు ఆయిల్స్ విక్రయాలు ప్రారంభిస్తున్న ఆర్డీవో (ఫైల్)

రైతుబజార్లలో మంగళవారం ఉంచిన వేరే కంపెనీ ఆయిల్స్

చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండల పరిషత్ కార్యాలయం వద్ద గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ డి.జయమణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజూ తమ చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. తద్వారా రోగాలు బారిన పడకుండా ఉంటామన్నారు. పరిశుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. చేతుల పరిశుభ్రతపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒఆర్‌డి టి.సుధాకర్ రావు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ చిమటా సుధాకర్‌రావు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు : మండల పరిషత్ కార్యాలయంలో గ్లోబల్ హ్యాండ్ వాష్‌డే నిర్వహించారు ఈ సందర్భంగా హ్యాండ్ వాష్‌పై మహిళలకు అవగాహన కల్పించారు. భోజనం చేసే ముందు తర్వాత చేతులను పరిశుభ్రంగా కడగాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో డిఆర్‌డిఎ డిపిఎం నరసింహారావు, ఎపిఎం బత్తుల నరేంద్ర కుమార్, సిసిలు కష్ణ, రమణమ్మ, కవిత, అరుణ మండల సమాఖ్య ప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కలాం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి - బాపట్ల

మిస్సైల్ మ్యాన్‌గా దేశానికి విశిష్ట సేవలు అందించిన ఎపిజె అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే తొలిసారిగా బాపట్లలో ఏర్పాటు చేయడం సంతోష దాయకమని పార్లమెంటు సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్ అన్నారు. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలో తవ్వకాలపై ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. విద్యార్థులకు విద్యా ప్రణాళికల కోసం ఆయన చేసిన మార్గదర్శకాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. రెండు విభిన్న పార్టీలు ఏకగ్రీవంగా భారత రాష్ట్రపతిగా ఎపిజె అబ్దుల్ కలాంను ఎన్నుకోవడం గొప్ప పరిణామని అన్నారు. అటువంటి మహనీయుని జ్ఞాపకం చేసుకుంటూ ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అబ్దుల్ కలాంతో ఆయన మాట్లాడిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పఠాన్ రాజేష్, డి రామ్మోహన్, నక్క ప్రకాష్‌రావు, గవిని ప్రసాద్, కె ఏడుకొండలు, కొక్కిరాల రాజేంద్ర, సిరాజ్, కామిశెట్టి సాయిబాబు, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సంతమాగులూరు : స్థానిక గ్రంథాలయం నందు గ్రంథ పాలకుడు బాదం విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో భారత మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం విజయభాస్కరరెడ్డి మాట్లాడుతూ కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అంటూ యువతలో నిద్రాణమైన శక్తిని మేల్కొలిపిన భారతరత్న అబ్దుల్ కలాం ఓ నిలువెత్తు స్ఫూర్తి శిఖరం అన్నారు.

అద్దంకి : రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో భారత రత్న, మాజీ రాష్ట్రపతి, మిసైల్ మాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం 93వ జయంతి పాతదర్శి రోడ్డులోని ఎస్టి కాలనీలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టి పేదలకు, పిఎఎస్ కోటేశ్వరరావు సౌజన్యంతో ఉలెన్ దుప్పట్లు, బిస్కట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ షేక్ మహమ్మద్ రఫీ, డాక్టర్ ఉబ్బా దేవపాలన, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అద్దంకి లేవి ప్రసాద్, సందిరెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బాపట్ల : దేశ రక్షణ రంగ సార్వభౌమత్వ సాధనలో మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం పాత్ర అద్వితీయమైనదని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా ఫోరం ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద గల కలాం విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. సాయిబాబు మాట్లాడుతూ క్షిపణి శాస్త్రవేత్తగా దేశానికి కలాం నిరుపమానమైన సేవలు అందించారని అన్నారు. రాష్ట్రపతిగా కలాం నెలకొల్పిన సంప్రదాయాలు అనన్య సామాన్యమైనవని అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది జమ్మద్ బాషా, ఉపాధ్యాయులు మాణిక్యరావు, జాన్ వెస్లీ, లలిత, పద్మజ, శేషాద్రి నాయుడు, సురేష్ పాల్గొన్నారు.

విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న గ్రంథ పాలకులు ధనమ్మ

చీరాల : మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అబ్దుల్ కలామ్ అని, ఆయన చేసిన సేవలు అందరికి ఆదర్శమని గ్రంథపాలకు డి ధనమ్మ అన్నారు. కలాం జయంతి సందర్భంగా స్థానిక గ్రంథాలయంలో కలాం చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఇస్రోలో పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాల్లో ఒకటిగా పేర్కొన్నారు. డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ తమిళనాడులోని రామేశ్వరంలో 1931 అక్టోబరు 15న జన్మిచారని, భారతదేశం అనే క్షిపణులను విజయవంతంగా ప్రయోగించడంలో కలాం విశేష కృషి చేశారని అన్నారు. అందుకే ఆయనను మిస్సయిల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారని అన్నారు. ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం అన్నారు. 2015 జులై 27న ఆయన తుదిశ్వాస విడిచారని అన్నారు. కార్యక్రమంలో రిటైర్డు బ్యాంకు ఆఫీసర్ పి హరిప్రసాద్ పాల్గొన్నారు. స్థానిక కెజిఎం బాలికోన్నత పాఠశాల్లోని కలాం విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం తవ్వా కృష్ణ మోహనరావు, చుండూరి కృష్ణమూర్తి, పవని భానుచంద్రమూర్తి, దాసరి ఇమ్మానుయేల్, సర్విశెట్టి సుబ్బారామయ్య, కొత్త వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మార్టూరు : భారతదేశ మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం 95వ జయంతి వేడుకలు మండలంలోని వలపర్ల జెడ్‌పి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక కొమ్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల్లోని అబ్దుల్ కలాం విగ్రహానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూల మాల వేసి నివాళులర్పించారు. ఒక సామాన్య కుటుంబం నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ సైంటిస్ట్, ప్రొఫెసర్, భారతదేశ రాష్ట్రపతిగా దేశానికి అబ్దుల్ కలాం అందించిన సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె వెంకటేశ్వర్లు, కొమ్మి ఫౌండేషన్ అధ్యక్షుడు కొమ్మి మహేష్, వినియోగదారుల ఫారం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ కరిముల్లా పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో అద్దంకిలో ఎపిజె అబ్దుల్ కలాం జయంతి

మార్టూరులో ఎపిజె అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొండయ్య

వైద్యశాలను అభివృద్ధి చేస్తా : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - చీరాల

జిల్లాలోనే పెద్ద ప్రభుత్వ హాస్పత్రిగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ఏరియా వైద్యశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎంఎల్ఎ కొండయ్య అన్నారు. స్థానిక ఏరియా వైద్యశాల్లో మంగళవారం జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్యశాల్లోని వివిధ విభాగాలను ఆయన పరిశీలించారు. సమస్యలపై ఆరా తీశారు. సూపరింటిండెంట్ డాక్టర్ సుభాషిని వైద్యశాలలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. మార్చురి గదిలో ఉన్న మూడు ఫ్రీజర్లలో రెండు మరమ్మత్తులకు గురికాగా మరొకటి అదనంగా కావాలని కోరారు. డెంటల్ ఎక్సరే లేకపోవడంతో ప్రజలు బయటికి వెళ్లి తీయించుకోవాల్సి వస్తుందని తెలిపారు. స్పందించిన ఎంఎల్ఎ కొండయ్య మాట్లాడుతూ మార్చురీలో ఫ్రీజర్లను తన సొంత నిధులతో మరమ్మత్తులు చేయిస్తానని హామీ ఇచ్చారు. డెంటల్ ఎక్సరేను గీత సంస్థ అధినేత వలేటి మురళీకృష్ణ ఏర్పాటు చేస్తానని అన్నారు. వైద్యశాల్లో ప్రధానంగా ఇంటర్నల్ రోడ్స్, ప్రధాన రహదారి, గేట్లు, ఇతర సమస్యలను గుర్తించారు. వీలైనంత త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. వైద్యులు, సిబ్బంది కొరతపై పూర్తి స్థాయిలో భర్తీకి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి పనులు చేస్తామని అన్నారు. ఏరియా వైద్యశాల వైద్యులు, టిడిపి నాయకులు డాక్టర్ సజ్జా హేమలత, కౌతవరపు జనార్ధన్, జనసేన నాయకులు మామిడాల శ్రీనివాసులు, గూడూరి శివరాం ప్రసాద్, బండారుపల్లి హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

తహశీల్దారు కార్యాలయం చుట్టూ చేరిన వర్షపు నీళ్లు

కార్యాలయం చుట్టూ వర్షపు నీరు

ప్రజాశక్తి - కారంచేడు

స్థానిక తహశీల్దారు కార్యాలయం చుట్టూ వర్షపు నీరు చేరింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వచ్చిన వర్షపు నీరు కార్యాలయం చుట్టూ చేరడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కార్యాలయం ముందు నుంచి ఇళ్లకు వెళ్లే పాదచారులు, వాహనదారులకు చాలా ఇబ్బందింగా ఉందని చెప్తున్నారు.

ద్విచక్ర వాహన దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి - బల్లికురవ రూరల్

స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలోని అరుణగిరి తాండ, కొత్తూరు గ్రామం వద్ద, పల్నాడు జిల్లా వినుకొండ పట్టణంలో చోరీ కాబడిన రెండు మోటార్ సైకిళ్ళను దొంగిలించిన కొత్తూరు గ్రామానికి చెందిన తన్నీరు నరసింహారావు, బొల్లాపల్లికి చెందిన గోగు నరసింహారావు, పల్నాడు జిల్లా చెందిన ద్విచక్ర వాహన దొంగలను అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - బాపట్ల

పట్టణంలోని శాంతి నగర్, విజయలక్ష్మిపురం11కెవి ఫీడర్ల పరిధిలో విద్యుత్తు నిర్వహణ దృష్ట్యా బుధవారం ఉదయం 8 నుండి ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ బొలగాని సాయి శ్రీనివాస్ మంగళ వారం తెలిపారు. పట్టణంలోని భీమావారిపాలెం, విజయ లక్ష్మి పురం, ఇమ్మడి శెట్టివారిపాలెం, 3వ వార్డు, భావరాజు తోట, రెల్లికాలనీ, రైలుపేట, శాంతినగర్, శారదపురికాలనీ, ఉప్పరపాలెం, జమేదార్ పేట, జగనన్న కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

దగ్గుబాడు పాఠశాలకు మెరక తోలించండి

ప్రజాశక్తి - కారంచేడు

మండలంలోని దగ్గుబాడు ప్రాథమిక పాఠశాలకు మెరక తోలించాలని మండల పరిషత్ సమావేశంలో సభ్యులు అధికారులను కోరారు. మండల పరిషత్ సమావేశం ఎంపిపి నీరుకట్టు వాసు బాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. దగ్గుబాడు సర్పంచి రవీంద్రనాథ్ ఠాగూర్, కో ఆప్షన్ సభ్యులు ముల్లా నూర్ అహ్మద్ మాట్లాడుతూ కొన్నేళ్లుగా ప్రాథమిక పాఠశాల వర్షం వచ్చినప్పుడల్లా నీట మునుగుతుందని తెలిపారు. దీనివలన విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుందని తెలిపారు. ఫలితంగా పాఠశాల మూసివేతకు గురవుతుందని తెలిపారు. పేద విద్యార్థులు చదువుకు దూరమవుతారని అన్నారు. వెంటనే అధికారులు జోక్యం చేసుకొని పాఠశాలకు మెరక తోలించాలని కోరారు. గత శుక్రవారం 'నీట మునిగిన దగ్గుబాడు పాఠశాల' అనే శీర్షికతో ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనంపై సభ్యులు స్పందించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. ఎంఇఒ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. దగ్గుబాడు గ్రామ ఓవర్ హెడ్ ట్యాంకు పాతబడిపోయి కూలే దశకు చేరిందని సర్పంచి తెలిపారు. ఫిల్టర్ బెడ్లు చెడిపోయాయని తెలిపారు. ప్రజలకు మంచినీరు కల్పించే మోటార్లు మరమ్మతులకు గురయ్యాయని తెలిపారు. ప్రతి ఏటా నీరు ఎక్కువైనపుడు మోటార్ల మునిగిపోయి చెడిపోతున్నాయని తెలిపారు. గ్రామంలోని ప్రధాన రహదారికి సైడ్ కాలువలు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు నీరు గ్రామంలోకి చేరి అంటువ్యాధులు ప్రభలుతున్నాయని పేర్కొన్నారు. ఆర్అండ్‌బి అధికారులు స్పందించి ప్రధాన రహదారికి రెండువైపులా కాలువలు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామానికి అవసరమైన నీటి సరఫరా కోసం సాగర్ కాలువ నుంచి పైపులైను ఏర్పాటు చేయాలని కోరారు. పర్చూరు వాగుకు వరదలు వచ్చినప్పుడు కారంచేడు మండలంలోని కప్పలవాగు, మొండి వాగు, నక్కల వాగులకు గండ్లు పడి వేలాది ఎకరాల పంట నీట మునుగుతుందని అన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని ఎంపిపి నీరుకట్టు వాసు బాబు, వైస్ ఎంపిపి సుబ్బారావు కోరారు. శనగలు సబ్సిడీపై ప్రభుత్వం ఇస్తున్న ధరలకు ప్రైవేటు వ్యాపారులు ఇస్తున్న ధరలకు వ్యత్యాసం ఉన్నదని అన్నారు. ప్రైవేట్ వ్యాపారుల కంటే ప్రభుత్వం ప్రకటించిన ధరలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. దీనిపై వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకొని ధర తగ్గించి ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఎంపిడిఒ కె నేతాజీ, వైస్ ఎంపిపి వనజాక్షి, తహశీల్దారు అనిత, పంచాయతీ రాజ్ ఎఇ దాసు, సిడిపిఓ రఘూన్సీ, ఎంఈఒలు ఎంవివి సత్యనారాయణ, మొలబంటి వెంకటేశ్వర్లు, ఎఒ కె సుధీర్ బాబు, సర్పంచులు, కార్యదర్శులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సమావేశంలో ఎంపిపి నీరుకట్టు వాసుబాబు

తహశీల్దారు కార్యాలయ ఆవరణలో వర్షపు నీళ్లు

తహశీల్దారు కార్యాలయానికి దారేది?

ప్రజాశక్తి - అద్దంకి

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పట్టణ ప్రజలు తీవ్ర అసౌకర్యంకు గురవుతున్నారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి చెరువులను తలపింస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సైడ్ కాలువలు ఎత్తులో ఉండటంతో వర్షపు నీరు వెళ్లేపరిస్థితి లేకుండా పోయింది. పట్టణంలో ఈ పాటికే దోమల బెడదతో తీవ్ర అనారోగ్య పరిస్థితులు ఉన్నాయి. చికెన్ గున్య, విష జ్వరాలు, జలుబులతో ప్రజలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో నీళ్లు నిలిచి మరింత ప్రమాదకరంగా మారాయి. చివరికి తహశీల్దారు కార్యాలయం ఆవరణలో నీరు నిలిచి పోయింది. కార్యాలయానికి వచ్చే ప్రజలు, సిబ్బంది తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మండల మాజిస్ట్రేట్‌గా మట్టి, ఇసుక వాహనాలను అడ్డుకునే అధికారం ఉన్న తహశీల్దారు వాటి పట్ల కొంత మెతక వైఖరి అవలంబించే సిబ్బంది కనీసం తమ కార్యాలయంలో కూడా మెరక తొలించుకోకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆఫీసుకు వచ్చే ద్విచక్ర వాహన దారులు, ప్రజలు, సిబ్బం సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు.

పంట సాగులో యాజమాన్య పద్ధతులు పాటించాలి

రైతులతో మాట్లాడుతున్న పంగులూరు ఎఒ సుబ్బారెడ్డి

రైతులతో మాట్లాడుతున్న అద్దంకి ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ

ప్రజాశక్తి - పంగులూరు

మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా మినుములో అధిక దిగుబడులు సాధించవచ్చని ఎఒ డి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని బూదవాడ, కళ్ళంవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. పకృతి సేద్య ద్వారా రసాయనిక ఎరువుల బదులు ఆవు పేడ, మూత్రంతో తయారు చేసిన ద్రవ, ఘన జీవామృతాలు వాడటం వలన నేల ఆరోగ్యంగా ఉండి చీడపీడలు తగ్గుతాయని అన్నారు. అధిక వర్షాల వలన పంటల్లో నిలబడ్డ నీటిని తీసివేసి పొటాష్ ఎరువు, నత్రజని ఎరువులు ఎకరాకు 25కిలోలు చల్లాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాసరెడ్డి, సుబ్బారెడ్డి, సిద్ధారెడ్డి, హరిబాబురెడ్డి, మార్కెటింగ్ సిబ్బంది, వ్యవసాయ సహాయకుడు అలెగ్జాండర్, శిలాష్, ఎఇఒ ప్రభాకర్ పాల్గొన్నారు.

సంతమాగులూరు : అధికారులు, శాస్త్రవేత్తల సూచనలు రైతులు పాటించి తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించాలని మార్టూరు ఎడిఎ శ్రీనివాసరావు రైతులకు సూచించారు. మండలంలోని తంగేడుమల్లి గ్రామంలో సర్పంచి ఎం రంగనాథ బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన రైతులతో మాట్లాడారు. రైతులు సాగు చేసిన వరి, మిర్చి పంటలను పరిశీలించారు. సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు, వానపాముల ఎరువు, పచ్చి రొట్ట ఎరువు వంటి వాటిని తప్పనిసరిగా వాడుకోవాలని రైతులకు సూచించారు. ఎఒ బి అంజిరెడ్డి, ఎఇఒ మాధురి, విఎఎ శేషానందరెడ్డి పాల్గొన్నారు.

మార్టూరు : ఖరీఫ్ సీజన్లో పంటలు నమోదు చేసుకున్న రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శన నిమిత్తం ఉంచిన పట్టికల్లో తమ వివరాలు సరి చూసుకోవాలని ఎఒ వి కిరణ్ కుమార్ తెలిపారు. మండలంలోని వలపర్ల, కోనంకి గ్రామాల్లో మంగళవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సామాజిక తనిఖీ నిమిత్తం పంటల నమోదు వివరాలను స్థానిక రైతు సేవ కేంద్రాల్లో ప్రదర్శిస్తున్న గడువు నేటితో ముగియనుందని తెలిపారు. వలపర్ల గ్రామంలోని రైతులతో కలిసి వరి పంటను పరిశీలించారు. కార్యక్రమంలో హరి, నవీన్, పవిత్ర పాల్గొన్నారు.

అద్దంకి : తుఫానుకు రైతులు అప్రమత్తం గా ఉండాలని ఎఒ కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. మండలంలోని వెంకటాపురం, విప్పర్లవారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. గత రెండు రోజుల నుండి 15 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదైందని తెలిపారు. మినుము, మొక్కజొన్న, పొగాకు పంటల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు. ఉద్యాన శాఖ అధికారిణి ఎస్ దీప్తి మాట్లాడుతూ రాయితీపై తైవాన్ స్ప్రేయర్లు అందిస్తున్నట్లు తెలిపారు. విప్పర్లవారిపాలెం సర్పంచ్ బొనిగల శాంతమ్మ, ఎఇఒ కోటేశ్వరరావు, విఎఎ సీత, కిరణ్ పాల్గొన్నారు.

రేపల్లె : రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు కృషి చేయాలని ఎఒ ఆర్ విజయ్ బాబు అన్నారు. మండలంలోని చాటగడ్డ గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. మానవ ఆరోగ్య విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎలుకల సామూహిక నిర్మూలన గురించి రైతులకు అవగాహన కల్పించారు. సమగ్ర ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించారు. పంట పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో చాట్రగడ్డ రైతులు, విఎఎ సౌందర్య, సెక్రెటరీ జగపతిబాబు పాల్గొన్నారు.

నగరం : మండలంలోని ఉల్లిపాలెంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని ఎఒ వి రమేష్ బాబు నిర్వహించారు. వ్యవసాయం లాభసాటిగా మార్చేందుకు, వ్యవసాయ అనుబంధ శాఖలతో కలిపి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి పొలాన్ని సందర్శిస్తున్నట్లు తెలిపారు. పంటల సాగుపై చర్చించి రైతులకు పథకాలపై అవగాహన కల్పించారు. ఎపి సిఎంఎఫ్ విభాగం నుండి ప్రాజెక్ట్ మేనేజర్ వి వాణిశ్రీ తక్కువ పెట్టుబడి, అధిక ఉత్పత్తి, ఎక్కువ నికర ఆదాయం దిశగా చేపట్టే పథకాలు వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించాలని చెప్పారు. వరిలో పురుగులు, తెగుళ్లకు సమగ్ర సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. 2మీటర్లకు 20సెంటి మీటర్ల బాటలు తీయాలని తెలిపారు. నీటి యాజమన్యం, పొలం గట్లపై ఉండే గడ్డి, కలుపు ఎప్పటి కప్పుడు తీసి శుభ్రం చేయాలని తెలిపారు. మురుగు నీరు బయటకు తీయడం ద్వారా తెగుళ్ళు, పురుగులు వృద్ధిని అదుపులో ఉంచవచ్చని తెలిపారు. పిచకారి ముందే పొలంలో నీటిమట్టం బాగా తగ్గించాలని తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ కె నాగ శ్రీనివాసరావు, విఎఎ ఎం పూజ, ఎం ప్రియాంక, తెలుగుదేశం నాయకులు నాగళ్ల శ్రీహరి పాల్గొన్నారు.

చాటగడ్డలో రైతులతో మాట్లాడుతున్న ఎఒ ఆర్ విజయబాబు

రైతులతో మాట్లాడుతున్న నగరం ఎఒ వి రమేష్‌బాబు

ఈత పోటీల్లో యువతికి పతకాలు

ప్రజాశక్తి - బాపట్ల

పతకాలతో అవిజ్ఞ

ఒరిస్సా రాష్ట్రం భువనేశ్వర్‌లో ఈనెల 11నుంచి 14వరకు నాలుగు రోజులపాటు జరిగిన సిబిఎస్సి జాతీయ స్థాయి ఈత పోటీల్లో బాపట్లకు చెందిన సిహెచ్ అవిజ్ఞ నాలుగు సిల్వర్, మూడు కంచు (బ్రాంజ్) పతకాలతో పాటు మరో ఏడు పతకాలు సాధించి సత్తా చాటినట్లు బాలిక తండ్రి చింతల వినయ్ చౌదరి తెలిపారు. మస్కట్‌లో 9వ తరగతి చదువుతున్న తమ కుమార్తె అవిజ్ఞ భువనేశ్వర్‌లో జరిగిన ఈత పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు. 50 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీల్లో సిల్వర్, 50 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీల్లో సిల్వర్, 100 మీటర్ల ఫ్రీ స్టైల్ పోటీల్లో బ్రాంజ్, 100 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీల్లో బ్రాంజ్, 200 మీటర్ల బ్యాక్ స్ట్రోక్ పోటీల్లో బ్రాంజ్, 100 మీటర్ల ఫ్రీ స్టైల్ రిలే పోటీల్లో సిల్వర్, 100 మీటర్ల మేడ్లీ రిలే పోటీల్లో సిల్వర్ మెడల్ కలిపి మొత్తం ఏడు పథకాలు సాధించి ఈత పోటీల్లో సత్తా చాటినట్లు తెలిపారు. ఈత పోటీల్లో వరుసగా పతకాలు సాధించిన అవిజ్ఞను శిక్షణ ఇచ్చినవారితోపాటు, తల్లిదండ్రులు అభినందించారు.ద

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - పర్చూరు

మండలంలోని చెరుకూరులో పేకాట శిభిరంపై పోలీసులు దాడి చేశారు. ఆడుతున్న నలుగురిని ఎస్ఐ మాల్యాద్రి తన సిబ్బంది సహాయంతో పట్టుకున్నారు. వారి వద్ద నుండి రూ.2500నగదు సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పోలూరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న పర్చూరు వాగు

నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని వింజనంపాడు, పోలూరు గ్రామాల నుండి యద్దనపూడికి రాకపోకలు నిలిచిపోయాయి. సోమ, మంగళ వారాల్లో కురిసిన వర్షాలుకు పోలూరు గ్రామం వద్ద పర్చూరు వాగు చప్టటా మీద నుండి వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గత 15ఏళ్లకుపైగా వర్షాల సమయంలో చప్టాపై వరద నీటి ఉధృతికి ప్రజలు ప్రమాదానికి గురవుతున్నప్పటికీ అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

18న జాబ్ మేళా

ప్రజాశక్తి - అద్దంకి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎన్‌టిఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి ప్రణయ్ తెలిపారు. నిరుద్యోగ యువతీ, యువకులు తమ బయోడేటా నేరుగా హాజరు కావచ్చని తెలిపారు. 9440635677 నంబరులో సంప్రదించాలని తెలిపారు.

నగరం : స్థానిక ఎస్‌విఆర్‌ఎం కళాశాల నందు నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎస్‌విఎంఆర్‌ఎం కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 18న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి పి ప్రణయ్, కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్య చౌదరి తెలిపారు. సిహెచ్ రవికుమార్‌ను 9347468946 నంబర్లో సంప్రదించాలని తెలిపారు.

అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రోడ్లపై వర్షపు నీరు, మురుగు

మండల కేంద్రమైన చెరుకుపల్లిలో డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా మారింది. చిన్నపాటి వర్షానికే సిమెంట్ రోడ్లపై నీరు పారుతుంది. ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ఉన్న చిన్నపాటి డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేక రోడ్లపై వర్షపు నీటిలో మురుగు నీళ్ల కలిసి పారుతున్నాయి. సంపత్ బాబు కాలనీ, ఎస్సీ కాలనీ, ఐలాండ్ సెంటర్, కొత్తపేట తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలకు సిమెంటు రహదారులు సైతం వర్షపు నీటిలో మునిగిపోయాయి. వర్షాలు వచ్చినప్పుడు వారాల తరబడి రోడ్లపై నీరు నిలబడుతుంది. స్థానిక సంపత్ బాబు కాలనీలో రెండు అడుగుల మేర వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపై పారుతుంది. వర్షపు నీటికి డ్రైనేజీ మురుగు నీరు కలవడంతో దుర్వాసనతో స్థానికులకు ఇబ్బందులకు గురవతున్నారు. ఈ ప్రాంతంలో సైడు కాలువలు సక్రమంగా లేకపోవడంతో రోజుల తరబడి ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. రోడ్లపైనే కాక ఖాళీ ప్రదేశాల్లో కూడా మురుగు నీరు నిలబడి దుర్గంధం వెద చల్లుతోంది. ఈ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. సిమెంటు రహదారులు ఉన్నప్పటికీ వాటి నిండా బురద మేట వేయడంతో తిరిగేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు పేర్కొన్నారు. అధికారులు స్పందించి బురద తొలగించాలని కోరుతున్నారు.

బూదవాడ మాజీ ఎంపీటీసీ ఈమని బలరామిరెడ్డి మృతి

ప్రజాశక్తి - పంగులూరు

బలరామిరెడ్డి (73)

మండలంలోని బూదవాడ మాజీ ఎంపిటిసి ఈమని బలరామిరెడ్డి (73) సోమవారం రాత్రి మృతి చెందారు. గ్రామంలో మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. బలరాంరెడ్డి నాలుగు రోజుల క్రితం మోటారు సైకిల్‌పై ఇంకొల్లు వెళుతూ బైకు అదుపు తప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో ఆయన తలకు బలమైన గాయం రావటంతో ఆయనను గుంటూరులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. బలరామిరెడ్డి గతంలో ఆ గ్రామం ఎంపిటిసిగా పని చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో బూదవాడ సొసైటీకి అధ్యక్షుడిగా కొంతకాలం పనిచేశారు. ఆయనకు భార్య రాజ్యలక్ష్మి, కుమారుడు అనంతరెడ్డి హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఇంజనీరుగా పనిచేస్తున్నాడు. ఆయన మృతదేహాన్ని మండల ఉపాధ్యక్షులు ఎర్రం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపిపి జంపాని రవిబాబు, జంపాని రాజా, బూదవాడ ఉపసర్పంచ్ గాదె బ్రహ్మారెడ్డి, తెలుగుదేశం నాయకులు కొమ్మాలపాటి సుబ్బారెడ్డి సందర్శించి నివాళులర్పించారు.

సమీక్ష సమావేశంలో చీరాల డిప్యూటి డిఇఒ శ్రీనివాసరావు

విద్యార్థుల ఐడిలు రూపొందించాలి

ప్రజాశక్తి - అద్దంకి

చీరాల డిప్యూటి డిఇఒ అబ్బరాజు శ్రీనివాసరావు మండలంలోని ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్స్‌తో సమీక్ష సమావేశం మంగళవారం నిర్వహించారు. 9, 10 తరగతులు చదువుచున్న విద్యార్థులకు ఈపిఎఎఆర్ ఐడి జనరేట్ చేయాల్సిన అవసరం గురించి చెప్పారు. బుధవారానికి ఆపార్ (ఈపిఎఎఆర్) ఐడిలు పూర్తి చేయాలని అన్నారు. యుడైస్ నందు విద్యార్థుల ఫోన్ నెంబర్లు, తల్లి తండ్రుల ఆధార్ నంబర్ల వివరాలు సరిచేసుకోవాలని అన్నారు. ముందుగా గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కలాం చిత్ర పటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఇఒ సుధాకర్, గంగాధరరావు పాల్గొన్నారు.

చేతులు శుభ్రం చేసుకోవాలి

ప్రజాశక్తి - పర్చూరు

భోజనానికి ముందు చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా అనారోగ్యాన్ని దూరం చేయవచ్చని ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్ అన్నారు. ప్రపంచ హాండ్ వాష్ డే సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. అందరూ పరిసరాలతో పాటు వ్యక్తి గత శుభ్రతను పాటించాలన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఒ, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు అండగా ఉండాలి

దళిత నాయకులు గేరా స్వరాజ్‌కుమార్

ప్రజాశక్తి - పర్చూరు

రాష్ట్రంలో లక్కీడ్రాలో వైన్ షాపులు దక్కించుకున్న దళితులను కొందరు స్థానిక నాయకులు తమకు కూడ కొంత పర్సెంటేజ్ ఇవ్వాలని బెదిరిస్తున్నారని దళిత నాయకులు గేరా స్వరాజ్ కుమార్ ఆరోపించారు. దళితులు కూడ ఆర్థికంగా బలపడాలని అన్నారు. కావున వారికి దళిత సోదరులకు అండగా ఉండాలని కోరారు.

కోర్టు తీర్పు పై హర్షం వ్యక్తం చేస్తున్న వామపక్ష నాయకులు

అక్రమ కేసులతో ఉద్యమాలను ఆపలేరు..

సిపిఎం, సిపిఐ నాయకులపై పెట్టిన కేసు కొట్టివేత

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

పోలీసు అక్రమ కేసులు బనాయించి ఉద్యమాలను, ప్రజా పోరాటాలను ఆపలేరని సిపిఎం, సిపిఐ నాయకులు ఉద్ఘాటించారు. ప్రత్యేక హోదా ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం హామీలు అమలు చేయాలని కోరుతూ 2016 సంవత్సరంలో సిపిఎం, సిపిఐ నాయకులు మార్కాపురం పట్టణంలో నిర్వహించిన పోరాటం సందర్భంగా మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌లో అక్రమంగా కేసు నమోదు చేసి కోర్టు నందు క్రైమ్ నెంబర్ 43/16 బనాయించడం జరిగింది. 2016 నుండి 9 సంవత్సరాలు వరకు పలు దఫాలుగా వాయిదాలు వేస్తూ.. 2024 సంవత్సరం సెప్టెంబర్ నెల నుండి సాక్షులను, పోలీసులను, ఫిర్యాదాలను విచారించిన న్యాయస్థానం కేసు రుజువు కానందున మంగళవారం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.బాలాజీ కేసును కొట్టివేస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య, సిపిఎం జిల్లా నాయకులు డీకేయం రఫీ, జవ్వాజి రాజు, గుమ్మ బాలనాగయ్య, కొండేటి నగేష్, సిపిఐ మార్కాపూర్ ఏరియా కార్యదర్శి అందే నాసరయ్య, సిపిఐ రాష్ట్ర నాయకులు రావులపల్లి రవీంద్రనాథ్, షేక్ ఖాసిం, సిత్తారి పెద్దన్న, దుద్దుకూరు అల్లూరయ్య, తదితరులు ఉన్నారు. ఈ కేసును వామపక్ష నాయకుల తరఫున ప్రముఖ న్యాయవాది జేఎస్ఆర్ కృష్ణశాస్త్రి వాదనలు వినిపించారు. కేసు కొట్టేయడం పట్ల సిపిఎం, సిపిఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

ఇన్‌ఛార్జి మంత్రుల నియామకం

- బాపట్ల జిల్లాకు మంత్రి కొలుసు పార్థసారథి
- ప్రకాశం జిల్లాకు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

బాపట్ల, ప్రకాశం జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులను రాష్ట్ర ప్రభుత్వం నియమిం చింది. బాపట్ల జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి నియమితులయ్యారు. ప్రకాశం జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నియమితులయ్యారు. ఆయా జిల్లాలో జరిగే జిల్లా సమీక్షా సమావేశం(డిఆర్‌సి), ఇతర ముఖ్యమైన సమావేశాలు, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథులుగా జిల్లా ఇన్‌చార్జి మంత్రులు హాజరవుతారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక సైతం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అనుమతితో ఆయా జిల్లాల అధికారులు చేపడతారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా నియమితులయ్యారు. విశాఖపట్టణం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగా రాష్ట్ర సాంఘిక సంక్షేమం, వికలాంగులు, వయోవృద్ధులు, సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి స్వామి నియమితులయ్యారు.

మంత్రి పార్థసారథి

మంత్రి ఆనం

ఒంగోలులో 'పల్లె పండుగ'

- రూ.2.10 కోట్ల పనులకు శంకుస్థాపన - హాజరైన ఎమ్మెల్యే దామచర్ల

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'పల్లె పండుగ' కార్యక్రమం ఒంగోలు మండలంలోని ఉలిచి, కరవది, చేజర్ల గ్రామాలలో బుధవారం నిర్వహించారు. కార్య క్రమంలో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధనరావు హాజరయ్యారు. ఒంగోలు మండలానికి చేరుకున్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్లకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో 2 కోట్లా 10 లక్షలు రూపాయల అభివద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే దామచర్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 'పల్లె పండుగ' పేరిట గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. ఆగస్టు 23న నిర్వహించిన గ్రామసభల్లో తీసుకున్న తీర్మానాలను అనుగుణంగా ఈనెల 20 వరకు "పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాలు" జరుగుతాయన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో ఏ పనులైతే మంజూరయ్యాయో వాటిని పల్లెపండుగ కార్యక్రమం పూర్తయ్యే నాటికి ప్రారంభిస్తామన్నారు. సిమెంట్ రోడ్లు, డ్రెయిన్స్, గోకులాలు, ఉద్యాన పంటలు నీటి సంరక్షణ, వందరోజుల పని దినాలు ఏర్పాటు చేయడం ఈ పల్లె పండుగ ఉద్దేశమన్నారు. పల్లె పండుగలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సన్నద్ధం

- ఆస్తి, ప్రాణనష్టం జరగకుండా చర్యలు
- వాగుల వద్ద గస్తీ ఏర్పాటు చేయాలి
- ప్రజలకు అండగా ప్రభుత్వం
- అధికారులకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి స్వామి ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

భారీ వర్షాలతో ఎలాంటి పరిస్థితి తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధమవ్వాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ, వికలాంగులు, వయోవద్ధుల సంక్షేమ, సచివాలయాలు, వాలంటీర్ల శాఖమంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి స్పష్టం చేశారు. ఈ దిశగా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు. అల్పపీడనం నేపథ్యంలో జిల్లాలో విస్తతంగా వర్షాలు కురుస్తుండటంతో మంగళవారం ప్రకాశం భవనంలో కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జెసి ఆర్.గోపాలకష్ణ, ఏఎస్‌పి కె.నాగేశ్వరరావుతో కలిసి సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత మీకోసం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్‌ను మంత్రి డిబివి స్వామి పరిశీలించారు. విపత్తు నిర్వహణ శాఖ డిపిఎం మాధురి ఆధ్వర్యంలో 24 గంటలూ పనిచేసేలా ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఏ విషయాలకు సంబంధించిన ఫోన్ కాల్స్ ఎక్కువగా వస్తున్నాయని ఇందులోని సిబ్బందితో మంత్రి ఆరాతీశారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖల ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సత్వరమే సమన్వయంతో పరిష్కరించేలా చూడాలని మంత్రి సూచించారు. వచ్చే మూడు రోజులపాటు కూడా మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలోనూ ప్రాణనష్టం జరగకుండా చూడాలని, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత నివారించాలని స్పష్టం చేశారు. చేపల వేటకు వెళ్లవద్దని ప్రభుత్వం హెచ్చరించటంతో మత్స్యకారులతో పాటు భృతి కోల్పోయిన వారికి సాయంపై ముఖ్యమంత్రితో చర్చిస్తామని మంత్రి తెలిపారు.

మాట్లాడుతున్న మంత్రి స్వామి

వాగుల వద్ద గస్తీ ఏర్పాటు చేయాలి

వర్షాలపై ఆర్.టి.జి.ఎస్. నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కాజ్‌వేలపై నీళ్ల ప్రవహిస్తున్నప్పుడు వాటిపై రాకపోకలు సాగించకుండా చూడాలన్నారు. విద్యుత్ సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలన్నారు.

ఏఎస్‌పి కె.నాగేశ్వరరావు మాట్లాడుతూ రెవెన్యూ, ఇతర అధి కారులతో క్షేత్రస్థాయిలో సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ఎపిసిపిడి సిఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కట్టా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందుబాటులో 700 విద్యుత్ స్తం భాలు, 300 మంది కార్మికులను సిద్ధంగా ఉంచామన్నారు. జిల్లా కార్యాలయంతోపాటు డివిజన్ స్థాయిల్లోనూ కంట్రోల్ రూములు ఏర్పాటు చేశామని మంత్రికి వివరించారు. డిఎంహెచ్‌ఒ డాక్టర్ డి.సురేష్ కుమార్ మాట్లాడుతూ పాము కాటు మందులతో అవసరమైన అన్ని మందులను ప్రభుత్వ ఆసుపత్రులలో అందుబాటులో ఉంచామన్నారు. పునరావాస కేంద్రాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మిప్రసన్న, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బేబిరాణి, ఆర్‌అండ్‌బి ఎస్‌ఇ దేవానంద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఇఇ బాల శంకరరావు, ఒఎంసి కమిషనర్ వెంకటేశ్వరరావు మాట్లాడారు. డిఆర్‌ఒ ఆర్. శ్రీలత, సిపిఒ డి.వెంకటేశ్వర్లు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, ఉద్యాన అధికారి వైఎల్‌ఎన్‌ఎం గోపీచంద్, గహనిర్మాణ అధికారి పి. శ్రీనివాసప్రసాద్, డిపిఒ జి.వెంకటనాయుడు, డిటిసి ఆర్.సుశీల, ఎపిఎస్‌ఆర్టీసి ఒంగోలు డిపో మేనేజర్ ఒ శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

తుపాన్ బాధితులకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని ఐదు మండలాల తుపాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు చౌక ధరల దుకాణాల ద్వారా నిత్యావసర సరుకులు పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లాకు సంబంధించి 38 మండలాలలో పది మండల స్థాయి స్టాక్ పాయింట్లు ఉన్నాయని, 2 మండల స్థాయి (ఒంగోలు, సింగరాయకొండ) పాయింట్స్ కు సంబంధించి 5 మండలాలను తుపాన్ ప్రభావిత మండలాలుగా గుర్తించామన్నారు. తుపాన్ కారణంగా 15,000 కుటుంబాలు ప్రభావితం అవుతాయని అంచనా వేశామన్నారు. కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ఒక్కొక్క కుటుంబానికి 25 కిలోల బియ్యం, కిలో కందిపప్పు, కిలో పంచదార, లీటర్ పామాయిల్ ఇవ్వనున్నామన్నారు.

యుద్ధ ప్రాతిపదికన పూడికతీత పనులు

- పోతురాజు కాల్వ పరిశీలన
- లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి
- అధికారులకు కలెక్టర్ తమీమ్‌అన్సారియా ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు నిల్వకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా ఒంగోలు కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాతతో కలసి మంగళవారం ఉదయం ఒంగోలు నగరంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. తొలుత కలెక్టర్ పోతురాజు కాలును పరిశీలించారు. ఆ ప్రాంత ప్రజలతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో వర్షం నీరు నిల్వకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. అనంతరం కొప్పోలు రోడ్డు లోని జర్నలిస్టు కాలనీ 1వ లైను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా సోమ, మంగళవారాలలో పాఠశాలలకు సెలవు ప్రకటించామన్నారు. కలెక్టర్ వెంట నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఒంగోలు ఆర్డీవో కె.లక్ష్మి ప్రసన్న, మున్సిపల్ అధికారులు ఉన్నారు.

పోతురాజు కాల్వను పరిశీలిస్తున్న కలెక్టర్ అన్సారియా, కమిషనర్ వెంకటేశ్వరరావు

ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరించాలి

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో నమోదైన సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని సిసిఎల్‌ఏ జాయింట్ సెక్రెటరీ జయలక్ష్మి ఆదేశించారు. రాజధాని నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఆమె వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి హాజరయ్యారు. పీజీఆర్‌ఎస్ పై అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని సిసిఎల్‌ఏ జాయింట్ సెక్రెటరీ అన్నారు. నాణ్యతతో పరిష్కరించాలని ఆమె సూచించారు. ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలని ఆమె తెలిపారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి డిఆర్‌ఓ సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నిర్వాసితులకు పరిహారం చెల్లించేలా చర్యలు

కలెక్టర్లకు సిఎం కార్యదర్శి ఆదేశం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

నడికుడి –శ్రీకాళహస్తి రైల్వేమార్గ నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియలో నిర్వాసితులకు పరిహారం త్వరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న తెలిపారు. మంగళవారం అమరావతి నుంచి సంబంధిత రైలు మార్గం వెళుతున్న జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ పాల్గొన్నారు. కనిగిరి, పామూరు మండలాలలో భూసేకరణ ప్రక్రియలో పరి హారం చెల్లింపులో జాప్యంపై ప్రద్యుమ్న ఆరా తీశారు. వారంలోగా ఈ సమస్య పరిష్కార మయ్యేలాగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అనంతరం భూసేకరణ విభాగ సూపరింటెండెంట్ సంజీవరావుతో కలెక్టర్, జేసీ సమీక్ష నిర్వహించారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జేసీ